# మహాకాలుని మనఃస్థితి తెలుసుకొండి,
# శిక్షకు కాదు-బహుమతికి పాత్రులు అవండి

### (దయచేసి దీనిని నిత్యము ఒక సారి చదవండి, చదివించండి)

******

నన్ను సాహసం పిలిచింది. సమయము, కర్తవ్యము, బాధ్యత, వివేకము, పౌరుషము నన్ను పిలిచాయి. ఈపిలుపు వినకుండా ఉండజాలను. ఆత్మనిర్మాణము కొరకు, నవ నిర్మాణము కొరకు, నేను ముళ్ళ-మార్గముని ఆహ్వానించి ముందుకు సాగుతాను. ఎవరు ఏమి అనుకొంటున్నారు, ఏమి చేస్తున్నారు అనే చింత ఎవరికి? నాఆత్మయొక్క మార్గదర్శనము నాకు చాలు. ఇతరులు చీకట్లో తిరుగుతున్నారు-తిరగనీ, నేను నా వివేకం చూపే వెలుగుని అవలంబించి, స్వతహాగా ముందుకు వెళతాను. ఎవరు సమర్ధించుతున్నారు, ఎవరు వ్యతిరేకించుతున్నారు, అనేది లెక్కించేవారు ఎవరు? నా అంతరాత్మ, నా సాహసం నాతో వున్నాయి. సత్యంకొరకు, ధర్మంకొరకు న్యాయం కొరకు నేను ఏకాకిగానే ముందుకు వెళతా, మరియు ఒక జాగ్రుతమైన వ్యక్తికి ఉచితమైనది, ఉపయుక్తమైనది, చేస్తాను.

మార్పుకి సమర్థత గల సాహసం అపేక్షించుతాము. ప్రపంచము నుండి సాహసం మాయమైంది, యౌవ్వన తరంగాలను పిరికితనం మ్రింగివేసింది. నేను స్వయాన్ని ఈకళంకంతో కళంకితుడవనివ్వను, మరియు ఎవరూ లేకపోనీ, ఒంటరిగానే ముదుకు వెళతాను, వెళుతున్నాను, ఎక్కడవరకూ అంటే, ప్రస్తుత అవాంఛనీయ పరిస్థితులు, అసంగతులు, విచక్షణలు అంతం కావో అక్కడవరుకూ వెళతాను. **యుగాన్ని మార్చాలి. అందుకు నా దృష్టికోణాన్ని, కార్యపద్ధతిని, సాహసంతోనో దుస్సాహసంతోనో మార్చి తీరాలి. ఇంతకి మించి వేరే మార్గం లేదు.**

యుగపిలుపుని నేను మరీ-మరీ ఘోషించి చెబుతున్నాను. సమయము వుండగా ఈపిలుపును వినటము మంచిది. వినకుంటే నేను అధికం చెప్పగలిగేది లేదు, కేవలం హెచ్చరించువరుకే. రాబోవు సమయంలో మహాకాలుడు ప్రతిభలను వ్యక్తిగత స్వార్ధ సాధనలో లిప్తమయి వుండనీయకుండా, వాటికి (ప్రతిభలను) ముక్తి ప్రసాదిస్తాడు. ఏవ్వరూ ధనాన్ని ఇష్టంవచ్చినట్లు అపవ్యయం చేయలేరు. ఎవరి బుద్ధి వ్యక్తిగత తృష్ణ-శాంతికి వుండజాలదు. ఎవరి బలము వాసనలు తృప్తికొరకు వుండజాలదు.

**కావలిసినవారు నోటు చేసుకోవచ్చు**, దేనినైతే నేను స్వేచ్ఛగాను, మర్యాదగాను, (అనుదాన్) వరంగా అడుగుతున్నానో, అవి వారు ఇవ్వలేకుంటే, అతి త్వరలో, ప్రతి (కృపణ్) పిసినారి నుండి, ఈదైవీ శక్తులను మహాకాలుడు బలవంతంగా లాక్కుంటాడు. అప్పుడు కలిగే బాధ చాలా కాలంవరుకు సహించ వలసి వుంటుంది. నేడు ఆ త్యాగము, ఉదారతతోను, ఆత్మసంతోషముతోను మరియు చరిత్రకెక్కే కీర్తితోను, చేయు అవకాశము వున్నది.

**రాబోవు రోజుల్లో ప్రపంచములో ఏవ్యక్తి ధనికుడిగా వుండజాలడు.** ధనం పంపకం అవుతుంది, పెట్టుబడులపై హక్కు సమాజానికి చేరుతుంది. మనమందరము, జీవనయాపనకు

మాత్రమే ధనం సాధించ గలుగతాము.

బుద్ధుని అనుయాయులు త్యాగ-తరంగాలను ప్రసరింపజేస్తే, యువతీ-యువకులు తమ యౌవన, వైభవ సుఖాలను త్యజించి, పరమార్థం కొరకు భిక్షు-భిక్షుణిలుగా కష్టతరమైన జీవనము జీవించుటకు సిద్ధం అయ్యారు. గాంధీగారి పిలుపు వచ్చినప్పుడు, లక్షలాది మేధావులు తమ అత్యవసర పనులని, అందమైన కలలుని కాలుద్రొక్కి, జైలు యాతనలు మరియు ఉరి, తుపాకిగుండుదెబ్బలకు సిద్ధమయ్యారు. అప్పుడు వారిని అవివేకులు అనివుండవచ్చు, గాని చరిత్ర సాక్ష్యంతో, వారి ఈ నిర్ణయాలు వారికి సౌభాగ్యం మరియు యశస్సుకి దారితీసాయి, వారు ధన్యులయ్యారు.

**ఈ సమయంలో కూడా, మహాకాలుడు ప్రతిభావంతులుని యుగనిర్మాణము కొరకు పిలుస్తున్నాడు.** సుయోగం మరియు సౌభాగ్య అవకాశాలు ఎదురుగా ఉన్నాయి. వాసన, తృష్ణ మరియు అహంతల కుట్రనుండి తప్పించుకొని, ఏ సృజన సైనిక యోధులు ముందుకు వస్తారో, వారికి దివ్యమైన వరాలు లభిస్తాయి. వాని (వాసన, తృష్ణ, అహంత)తో అంటుకొని ఉన్నవారికి, రెండు రకాల హాని కలుగుతుంది. మహాకాలుడు ఆ కుట్రలపై వేటు వేసినప్పుడు, వానికి అంటుకుని ఉన్నవారి గతి ఏమవుతుందో, దానిని గ్రహించే శక్తి ఇప్పుడు ఎవరికి ఉండకపోవచ్చు.

**మీరు వివేకవంతమైన మాటను స్వీకరించి, ఘోర పశ్చాత్తాపం మరియు కష్టం తప్పించుకొని, సాటిలేని సౌభాగ్యము మరియు యశస్సు పొందుతే ఉత్తమం.**

**పండిత్ శ్రీరామశర్మ ఆచార్యగారి "యుగ్ కీ పుకార్ జిసే సునాహీ జాయ్" పుస్తకము నుండి.**